




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
సెప్టెంబర్ 27, 2025


సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## నాల్గవ వర్ధంతి



మీరు మా నుండి దూరమై నాలుగేళ్లు
కావాస్తున్నప్పటికీ మీ జ్ఞాపకాలు మాతోనే ఉన్నాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ..

**వార్తామిర్రర్ యాజమాన్యం**




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
సెప్టెంబర్ 27, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-








## హైదరాబాద్ సీపీగా సజ్జనార్.. తెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు



హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) గా వీసీ సజ్జనార్ నియమితులయ్యారు. ప్రస్తుత సీపీ.. సీవీ ఆనంద్ హోం సెక్రెటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ప్రకటన విడుదల చేసింది..హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) గా వీసీ సజ్జనార్ నియమితులయ్యారు. ప్రస్తుత సీపీ.. సీవీ ఆనంద్ హోం సెక్రెటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ప్రకటన విడుదల చేసింది.. కాగా.. గతంలో కూడా సజ్జనార్ హైదరాబాద్ సీపీగా పనిచేశారు.ఐపీఎస్‌ల బదిలీలు ఇలా..హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విజయ్‌కుమార్, హోంశాఖ సెక్రటరీగా సీవీ ఆనంద్, ఎండీగా నాగిరెడ్డి, ఫైర్ డీజీగా విక్రమ్‌సింగ్, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా రఘునందన్‌రావు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, గ్రేహౌండ్స్ ఏడీజీగా అనిల్ కుమార్, హైదరాబాద్ క్రైమ్స్ అడిషనల్ సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ అడిషనల్ శాంతిభద్రతల %జూ%గా తఫ్సీర్ ఇక్బాల్, వెస్ట్‌జోన్ డీసీపీగా అనురాధ, సిద్దిపేట సీపీగా విజయ్‌కుమార్, నారాయణపేట ఎస్పీగా వినీత్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, మాదాపూర్ డీసీపీగా రీతిరాజ్ నియమితులయ్యారు.తెలంగాణ ప్రభుత్వం సురేంద్ర మోహన్‌కు వ్యవసాయశాఖ బాధ్యతలు అప్పగించింది. అలాగే.. రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా హరిత, స్పెషల్ సెక్రటరీగా సందీప్‌కుమార్ ఝా, పౌరసరఫరాల కమిషనర్‌గా స్టీఫెన్ రవీంద్ర, పొలిటికల్ సెక్రటరీగా రిజ్వీ నియమితులయ్యారు.

## కాత్యాయిని అమ్మవారు నవరాత్రిలో ఆరవ రోజు కాత్యాయిని అమ్మవారిని ఆరాధిస్తారు.

మహిషాసురుడు అనే అసురుడు అమిత శక్తులతో దేవతలపై దాడి చేస్తూ ముల్లోకాలను శాసించసాగాడు. బ్రహ్మదేవుడి వరప్రభావం వల్ల అతడిని ఎవ్వరూ సంహరించలేకపోయారు.అతని మరణం కేవలం ఒక స్త్రీ చేతుల్లోనే ఉంటుందన్నదే వరం. కానీ అగ్ని, వాయువు, ఇంద్రుడు వంటి మహా దేవతలే మహిషాసురుని ఎదుర్కోవడానికి వెనకడుగు వేస్తున్నప్పుడు, "ఆయనను సవాలు చేసే స్త్రీ ఎక్కడ ఉంటుంది?" అన్న ఆందోళన దేవతలలో వ్యాపించింది.ఇంతలోనే, ఋషి కాత్యాయనుడు కఠోర తపస్సు చేసి, దేవి దుర్గాదేవిని తన ఇంట్లో కుమార్తెలా పుట్టమని ప్రార్థించాడు. అతని తపస్సుకు దుర్గాదేవి సంతోషించి, అతని గృహంలో కూతురుగా జన్మించారు. కాబట్టి ఆమెను కాత్యాయిని అని పిలుస్తారు.కాత్యాయిని అమ్మవారు మహిషాసురుడు ముల్లోకాలపై చేస్తున్నా దౌర్జన్యాలను గ్రహించింది. దేవతలందరూ వెనుకడుగు వేసిన ఆ వేళ, ఆమె "ఈ అహంకారిని సంహరించి తీరాల్సిందే!"అని అతనితో యుద్ధం చేయాలని నిర్ణయించుకున్నారు.ఆమె కుటుంబ సభ్యులు కాత్యాయినిపై ఉన్న ప్రేమతో ఆమెను ఆపేందుకు ప్రయత్నిస్తారు..."నువ్వు ముందుకు వెళ్ళవద్దు. మన శక్తికి మించిన యుద్ధంలో ఓడుతావు" అని వారు అన్నారు.కానీ కాత్యాయిని ధైర్యంగా, దృఢంగా స్పందించారు"ప్రతి ఒక్కరూ తమ సొంత భద్రత కోసం మాత్రమే ఆలోచిస్తూ, అన్యాయాన్ని ఎదురించకపోవడం సరికాదు. ధర్మం కోసం ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహించాలి. ఇప్పుడు ఇది నా వంతు!" అనిదృఢసంకల్పంతో లోకరక్షణ కోసం యుద్ధరంగంలోకి దిగారు.తరువాత మహిషాసురునితో ఘోరయుద్ధం సాగింది.ఇది అత్యంత భయంకర యుద్ధందివ్యాస్త్రాలతో, సింహగర్జనతో కాత్యాయిని అతణ్ని సంహరించారు. ఈ విధంగా ముల్లోకాలకి రక్షణ లభించింది.భక్తులు కాత్యాయిని అమ్మవారిని ప్రార్థిస్తే ధైర్యం, ఆరోగ్యం, సంపద లభిస్తాయని నమ్మకం. ఆమెను పూజించే వారికి శక్తి, ధర్మబలం పెరుగుతాయని విశ్వాసం ఉంది. పూజలో ఎరుపు పువ్వులు సమర్పించడం శ్రేయస్కరం.మంత్రం: "ఓం దేవీ కాత్యాయన్యై నమః" ు సాధారణంగా 108 సార్లు జపిస్తారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల సత్తా చాటాలి

### తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి నారాయణపేట సగర సంఘం నాయకుల సమావేశంలో రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల సత్తా చాటాలని తెలిపారు. పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా సగర సంఘం ముఖ్యుల సమావేశం శుక్రవారం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు సగర అధ్యక్షతన మక్తల్ లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరై మాట్లాడారు. నారాయణపేట జిల్లాలో సగరులు నివాసమున్న ప్రతి గ్రామంలో సర్పంచ్ గా, ఎంపీటీసీ గా పోటీ చేయాలని, పోటీ చేసే అభ్యర్థులకు రాష్ట్ర సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. బిసి కులసంఘాల నాయకులతో మాట్లాడి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. అక్టోబర్ 12 న జిల్లా నూతన కార్యవర్గంనారాయణపేట జిల్లా సగర సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటుకు వచ్చేనెల అక్టోబర్ 12 వ తేదీన సర్వసభ్య సమావేశం నిర్వహించాలని జిల్లా సగర సంఘం ముఖ్యులు రాష్ట్ర అధ్యక్షులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అన్ని గ్రామ సంఘాల కమిటీలు ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్



ఆంజనేయులు సగర గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య సగర, రామాపురం హనుమంత్ సగర, ఆంజనేయులు సగర, శేఖర్ సగర, వెంకటేష్ సగర, రామకృష్ణ సగర, ఆనంద్ సగర, శంకర్ సగర, మహేష్ సగర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో 2024 - 2025 విద్య సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ పురస్కారాలు సద్వినియోగం చేసుకోవాలి

### తెలంగాణ సగర యువజన సంఘం నాయకుల పిలుపు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ సగర సంఘం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తెలంగాణ సగర విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సగర యువజన సంఘం నాయకులు ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగర విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. కోర్సు పూర్తి చేసిన మెమో కులం సర్టిఫికెట్ ఆధార్ కార్డు పూర్తి చిరునామా మొబైల్ నెంబర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు దరఖాస్తులకు చివరి తేదీ అక్టోబర్ నెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం ఈ నెల 29 - 10- 2025 ఉదయం 10 గంటలకు వేదిక హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఇతర సమాచార కోసం సగర సంఘం జిల్లాల కమిటీల ద్వారా లేదా సోషల్ మీడియా వేదికగా లేదా మీరు పొందుపరుస్తున్న మీ ఫోన్ నెంబర్ల ద్వారా నీకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు తెలంగాణ సగర యువజన సంఘం నాయకులు



# అక్టోబర్ 6 న చౌటుప్పల్ లో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాసభ.

### రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి.

ప్రత్యేక ప్రతినిధి ( వార్త మిర్రర్ ) సెప్టెంబర్ 26:సమావేశ ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగవికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 6 వ తేదీన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చౌటుప్పల్, రామన్న పేట, పోచంపల్లి, సంస్థాన్ నారాయణ పూర్ నాలుగు మండలాల చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ పట్టణం లోని మార్కెట్ యార్డ్ హాల్ లో , ఎమ్మార్పీఎస్, బిహెచ్పిఎస్, ఎం ఎస్ పి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ " ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి గారు బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు.ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల



పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అందులో భాగంగా తెలంగాణ నలుమూల తిరుగుతూ అక్టోబర్ 6వ తేదీన చౌటుప్పల్ కు వస్తున్నారని అన్నారు.చౌటుప్పల్ లో చౌటుప్పల్, రామన్నపేట, పోచంపల్లి, సంస్థాన్ నారాయణపురం మండలాల పెన్షన్ దారుల సభ జరుగుతుంది అని ఈ సభకు నాలుగు మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్ మాదిగ,నల్ల బెల్లి రాజు మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇనిస్టిట్యూట్ ప్రారంభించిన బిఆర్ఎస్ మాజీ ఎంపి వినోద్ కుమార్ మరియు మారబోయిన రవి యాదవ్...

### రవి యాదవ్ ని అభినందించిన వినోద్ కుమార్....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :


శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మాజిద్ బండలో జీ ఇన్సిటీట్యూట్ ఆఫ్ మీడియా ఆర్ట్స్ వారి ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ తో కలసి పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఈ సందర్భంగా ఇన్సిటీట్యూట్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ రవి యాదవ్ తో కలసి రిబ్బన్ కట్ చేసి ఇన్సిటిట్యూట్ ను ప్రారంభించారు అనంతరం ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు మజీద్ బండలో రవియాదవ్ తో కలిసి ఇన్సిటిట్యూట్ ను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని నేటి యువతకు వారి గుణాత్మతకు అనుగుణంగా విద్యా సదుపాయాలు కల్పించడంలో జీ ఇన్సిటిట్యూట్ తోడ్పడుతుందని యువతకు విద్యా సదుపాయాలు కల్పించడం మనందరి బాధ్యతని మీడియా విద్యా రంగానికి ఈ ఇన్సిటిట్యూట్ ఒక మైలు రాయిలా నిలుస్తుందని అన్నారు అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు అందరూ పార్టీని వీడినా రవియాదవ్ మాత్రం పార్టీలోనే ఉంటూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యకర్తలను ప్రజలను ఉత్తేజ పరుస్తూ శేరిలింగంపల్లి ప్రజలపక్షాన పోరాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళుతూ బిఆర్ఎస్ పార్టీ పరంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ తనకంటూ ఒక చెదరని ముద్ర వేసుకుంటూన్నాడని బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ప్రభుత్వం లో అభినృద్ధి ఏం లేదని ప్రజలకు తెలియపరుస్తూ. మన భస్తి




బాట లాంటి కార్యక్రమాలతో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టి కి అధికారుల దృష్టికి తీసుకెళ్లటంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న యువ నాయకుడు రవియాదవ్ ని అభినందిస్తున్నానని అన్నారు అదేవిధంగా రాబోయే రోజుల్లో ఒక గొప్ప నాయకుడిని రవి యాదవ్ లో చూడబోతున్నామని ఈ సందర్భంగా మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ అన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పీ. ఏ.సీ.చైర్మన్ ఆరెకపూడి గాంధీ....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ లో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాణి అమ్మ వారి దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసిన పీ. ఏ.సీ. చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో , శాంతి సౌభాగ్యలతో జీవించాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. స్థానికంగా ఎంతో ప్రసిద్ధి చెందిన తుల్జాభవాని అమ్మవారి ఆలయ పునరుద్ధీకరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అతి త్వరలో చేపట్టబోతున్నామని పీ ఏ సీ చైర్మన్ గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోతుల్జభవాని టెంపుల్ ఈఓ సత్య చంద్ర రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు




రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, వార్డ్ మెంబర్ కవిత గోపాల్ కృష్ణ, వార్డ్ మెంబెర్ రాము, పవన్ గుప్త, పాండు, ఎస్ ఎల్ వీడీసీ రవి యాదవ్, కృష్ణ, నటరాజ్, కిరణ్ యాదవ్, శేఖర్, సంపత్, మల్లేష్ యాదవ్, శ్రీనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దశదినకర్మ కు హాజరైన ఎమ్మెల్సీ

సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 26( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం వెంకటేశ్వర గార్డెన్ లో నిర్వహించిన గూడూరు విజయమ్మ దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి కంటి సత్యం హాజరయ్యారు. మరణించిన విజయమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆయన పూలమాలలు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీపీఐ పార్టీ కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, కురుమిద్ద శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య,పట్టణ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి పందుల యాదగిరి,చిలువేరు రమేష్, పల్లె గోపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి సీపీఐనాయకులు ,విజయమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# మియాపూర్ ఎం.ఏ.నగర్‌లో నవరాత్రులు వేడుకలు మరియు అన్నదాన కార్యక్రమం...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :విజయదశమి నవరాత్రుల పవిత్ర సందర్భంలో, టి.పి.సి.సి జనరల్ సెక్రటరీ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ శ్రీ జగదీశ్వర్ గౌడ్ , మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ తో కలిసి మియాపూర్ ఎం.ఏ.నగర్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి పూజా మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు, పల్లె మురళి, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాంబాబు, అనిల్, గోపాల్, మధమంచి వంశీ, గోకినేపల్లి రమేష్, యలమంచి ప్రవీణ్, రత్నాచారి తదితరులు పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ…"నవరాత్రులు మన సంస్కృతి మరియు సంప్రదాయాలను మనకు గుర్తు చేస్తున్న పవిత్ర ఉత్సవాలు. ఈ సందర్భంగా అమ్మవారి పూజ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం, మన సమాజంలో సేవా చైతన్యాన్ని పెంపొందించడం చాలా ముఖ్యమైనది. మనం అన్ని వర్గాల ప్రజలతో కలసి సాంప్రదాయాలను కొనసాగిస్తూ, యువతకు మంచి మోడల్‌గా నిలవాలి అని పేర్కొన్నారు.




# శిల్పారామంలో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియువీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్ల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఒడిసి మరియు కూచిపూడి నృత్యాలు అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసి న ఒడిసి కళాకారులూ కుమారి నైయానా, కుమారి ప్రిశ లు తమ ప్రదర్శనలో గణేష్ శ్లోక, నవదుర్గ, వసంత్ పల్లవి, శివ స్తుతి, మోక్షఅంశాలను ప్రదర్శించారు. కుమారి ఎం ఎస్ ఎల్ ప్రవీణ శిష్య బృందం "వాసవి సాక్షాత్కారం " నృత్య రూపకాన్ని మరియు వినాయక కౌతం, తాండవ నృత్యకారి, అన్నాడా నర్తన గణపతిమ్, చేరి యశోదకు, జతిస్వరం, శారదా శ్యామలే, శ్రీలలిత హారతి , దేవి మహత్యం, శ్రీమాత కౌతం, అంశాలను దాదాపుగా 90 మంది కళాకారులూ పాల్గొన్నారు.




# గూడూరి విజయమ్మ దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 26( వార్త మిర్రర్ ): మండల కేంద్రానికి బిజెపి నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి తల్లి గూడూరు మంజునాథ్ రెడ్డి నాయనమ్మ గూడూరు విజయమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో భీమిడి విమల రెడ్డి పల్లె గోపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహా, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, అందె యాదయ్య, పెద్దగోని కృష్ణయ్య, రాచకొండ రమేష్ బాబు, కొండ నగేష్ తదితరులు పాల్గొన్నారు.




## గూడూరు విజయమ్మ దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 26( వార్త మిర్రర్ ): నారాయణపురం కేంద్రానికి చెందిన గూడూరు అంజిరెడ్డి( రిటైర్డ్ టీచర్ )సతీమణి గూడూరు విజయమ్మ దశదిన కర్మలో పాల్గొని.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి పార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాసమల్లయాదయ్యసీనియర్ నాయకులు చిలువేరునర్సింహ్మచెక్క నరసింహ బైకనినరేందర్ యాదవ్ యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్ చాపల నర్సింహ్మసంజీవ రెడ్డి ఏపూరి శివయ్య తదితరులు పాల్గొన్నారు



## చందానగర్ సర్కిల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : చందానగర్ సర్కిల్ పరిధిలోని డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల లో పీ ఏ సీ చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి , బలింగ్ గౌతమ్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి ఆడి పాడారు, అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు ప్రత్యేక అని అన్నారు, ఈ ఉత్సవాల మొదటి బహుమతిగా గంగారం మహిళ సంఘం బహుమతిని గెలుపొందారు, రెండో బహుమతిగా తారానగర్ వీకర్ సెక్షన్ వారు గెలుపొందారు, మూడో బహుమతి చందానగర్ ఎస్ ఎల్ ఎఫ్ వారు గెలుపొందారు, నాలుగో బహుమతి ఇంద్రానగర్ మహిళా సమైక్య వారు గెలుపొందడం జరిగింది, ఈ సందర్బంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు ఐక్యత సాంప్రదాయ, విలువలు, సాంస్కృతిక, వారసత్వం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ , వీరేందర్,మల్లేష్ గౌడ్ , కంది జ్ఞానేశ్వర్ , సంజయ్ , రాకేష్, నాయకులు, కార్యకర్తలు, సోదరిమణులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**- ముచర్ల జనార్ధన్ రెడ్డి**

కల్వకుర్తి సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల కేంద్రంలో రాచాలపల్లి కాల్య తండ కి చెందిన పాత్లవత్ శ్రీను నాయక్ రోడ్డు ప్రమాదం లో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు,ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం రూ" 5000 రూపాయలు రాచాలపల్లి కాల్య తండ బీజేపీ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత్లవాత్ రవి నాయక్, నితీష్ నాయక్ రమేష్ నాయక్ కుటుంబ సభ్యులు సునీత సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



## దసరా నుండి నందిపాడు చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణం పనులు ప్రారంభం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 26:-( వార్త మిర్రర్) విజయదశమి నుండి మిర్యాలగూడ పట్టణం నందిపాడు చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణం పనులు ప్రారంభించాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ లో మంత్రి కోమటిరెడ్డి కార్యాలయంలోజాతీయ రహదారుల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో నందిపాడు చౌరస్తా నుండి నిర్మిస్తున్న నూతన ఫ్లైఓవర్ ప్రిపరషన్ పేపర్ వర్క్స్ పూర్తయినట్టు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి%జూ% మాట్లాడుతూ విజయదశమి రోజు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. అలాగే త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి....

**పండగపూట పస్తులతో ఉంచొద్దు....**

**వేతనాలు ఇవ్వకపోతే సమ్మెలోకి వెళ్తాం....**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ....**

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.... గ్రామపంచాయతీ కార్మికులను పండగపూట పస్తులతో ఉంచొద్దని 3 నెలల వేతన బకాయిలను వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని లేకపోతే సమ్మెలోకి వెళ్తామని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతన బకాయిలు విడుదల చేయాలని యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం డిపిఓ ధర్నా వద్దకు వచ్చి హామీ ఇచ్చారు. ఈ ధర్నా నుద్దేశించి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పండుగలు వస్తున్నాయని ఇప్పటికే మూడు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని మళ్లీ ఇప్పుడు సెప్టెంబర్ వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికుల వేతనాలు పెంచుతామని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తాం అని చెప్పిన నాయకులు హామీలు విస్మరించి పోరాడితే పెండింగ్ వేతనాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా దీపావళి పండుగలు వస్తున్నాయని ఇప్పటికే కార్మికులు కుటుంబాలు గడవడం కోసం అప్పులు చేశారని ఈ పరిస్థితుల్లో వేతనాలు ఇవ్వకపోతే పస్తులతో ఉండాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. సెలవుల పేరుతో కోత పెట్టకుండా



వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ ను కాకుండా జిపి లోని జనరల్ ఫండ్ నుండి కార్మికులకు వేతనాలు ఇస్తూ వేతనాల కోసం వచ్చిన బడ్జెట్ ను ఇతర అవసరాలకు గతంలో వాడారని ఇప్పుడు అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.జనరల్ ఫండ్ నుండి కార్యదర్శులు ఖర్చు పెట్టుకోవాలంటే ఎస్ టి వో లో ఫ్రీజింగ్ అవుతుందని కార్మికుల వేతనాలు అంటే త్వరగా వస్తాయని ఈ రకమైన తంతు నడుపుతున్నారని అన్నారు.కార్మికులు మూడు నెలలుగా అప్పులు అప్పులు చేసి ఆర్థిక సమస్యలతో కుటుంబాలు గడవక అర్ధాలతో అలమటిస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గుడ్డి గుర్రం పండ్లు తోముతుందా అని ప్రశ్నించా

# యాద్గారుపల్లిలో పోషణ మాసం అవగాహన

మిర్యాలగూడ సెప్టెంబర్ 26:- (వార్త మిర్రర్) ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమాలు సీడీపీఓ రేఖల మమత ఆధ్వర్యంలో బండమీదిగూడెం సెక్టార్ పరిధిలోని యాద్గారుపల్లి అంగన్వాడీ కేంద్రంలో షెడ్యూల్ లో భాగంగా పిల్లల పోషణ సంరక్షణలో తండ్రుల భాగస్వామ్యం మొదటి 1000 రోజుల అభివృద్ధిపై తల్లులు గ్రామంలోని పురుష సభ్యులకు అవగాహన కల్పించడం గర్భిణీలకు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే రక్తహీనత గురి కాకుండా ఉండాలన్నారు. ప్రకృతి సిద్ధంగా దొరికే అటువంటి ఆకుకూరలు కూరగాయలు పండ్లు తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉంటామని ప్రతి ఇంట్లో పెరటి తోటను పెంచుకోవాలని సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడంతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఆహారం తీసుకునే ముందు తీసుకున్న తర్వాత ఎలాంటి పద్ధతులను పాటించాలనే విషయంపై అవగాహన కల్పించారు.చిరుదాన్యాలను ప్రదర్శించి లబ్ధిదారులకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు, తల్లిదండ్రులు, సంరక్షకులతో పోషకాహార సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలోసెక్టార్ సూపర్వైజర్ ఆర్. వాణి, %శ్రీ%అంగన్వాడీ టీచర్స్ ఎస్కె.నాగుర్బీ, జె.లక్ష్మి కె.సత్యాలక్ష్మి కె.భాగ్యలక్ష్మి, హెల్పర్ ఎస్.అరుణ ఆశ వర్కర్లు శశికళఏఎన్ఎం, దేవమ్మ కిషోరబాలికల




లబ్ధిదారులు పెద్దలు పాల్గొన్నారు.

# టాస్క్ ద్వారా నిరుద్యోగులకు నూతన ఆశలు

**- సి.ఓ.ఓ రాఘవేందర్ రెడ్డి**

కల్వకుర్తి,సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-మాసబ్ ట్యాంక్‌లోని టాస్క్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో,ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ... మల్టీ నేషనల్ కంపెనీలో విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసే విధానం ప్రధానంగా ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరి విద్యార్థులు (నిరుపేద వెనకబడిన తరగతుల)కుటుంబాల యువతకు ప్రాధాన్యతనిస్తు కొనసాగుతుందని తెలిపారు.ఈ ప్రక్రియలో విద్యార్థులకు ముందుగా ఒక నెలపాటు ఇంటెన్సివ్ ట్రైనింగ్ తర్వాత,ప్రాక్టికల్ పనితీరు మరియు ఇంటర్వ్యూ ఫలితాల ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలియజేశారు,ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు కూడా కష్టపడి నేర్చుకుంటే అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందగలరని నిరూపిస్తున్నారని తెలుపుతూ,ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థుల వార్షిక ఆదాయం సుమారు 6 లక్షలు ఉంటుందని,ఈ మల్టీ నేషనల్ కంపెనీ కంపెనీలో గతేడాది 62 మందికి పైగా విద్యార్థులకు టాస్క్ ద్వారా ఉద్యోగ అవకాశాలు లభించాయని, వారితో పాటు ఈ సంవత్సరం మరో 5 మంది విద్యార్థులు కూడా ఎంపికై ఈరోజు నియామక పత్రాలు అందుకున్నారని తెలియజేశారు.ఆర్థిక వెనకబడిన విద్యార్థులకు మంచి వార్షిక ఆదాయంతో ఉద్యోగావకాశాలు కల్పిస్తు వారికి వారి కుటుంబాలకు ఆనందంతో పాటు ఆర్థిక భరోసానిస్తున్న ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని సుంకిరెడ్డి పేర్కొన్నారు..ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు తమ నియామక పత్రాలను స్వీకరిస్తూ,టాస్క్




బృందానికి మరియు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోటాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో పాటు టాస్క్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఆర్ఎస్ బ్రదర్స్ వారి 15వ షోరూం శుభారంభం

ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్ ను ప్రారంభించిన సినీ హీరో నాగచైతన్య శోభితా దంపతులు

ఎల్బీనగర్,26 సెప్టెంబర్ : ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థ తమ 15వ షోరూమ్‌ను హైదరాబాద్‌లో షాపింగ్ ప్రియులు ఎక్కువగా నివసించే వనస్థలిపురం ప్రాంతంలో ఓల్డ్ పనామా గోడౌన్స్ సమీపంలో ఉన్న బొమ్మిడి ఎల్కెట్ టవర్స్‌లో శుక్రవారం శుభారంభం చేసింది. ప్రముఖ సినిమా జంట అక్కినేని నాగచ్కెతన్య, శోభిత ధూళిపాల అందాన్నీ, ఆకర్షణనూ ఇనుమడిరపజేస్తూ ఈ వేడుకకు విచ్చేశారు.ఈ సందర్భంగా నాగచ్కెతన్య 'ఆర్.ఎస్. బ్రదర్స్ పేరు వింటే చాలు- సంప్రదాయం, విశ్వసనీయత, సరికొత్త ఫ్యాషన్లు గుర్తుకు వస్తాయని చెప్పారు . ఈ సరికొత్త షోరూమ్ హైదరాబాద్ వనస్థలిపురం వాసులకు అద్భుతమైన షాపింగ్ గమ్యంగా నిలుస్తుందని చెప్పటంలో సందేహం లేద అన్నారు. షోరూమ్‌లోని విశేషాల గురించి ప్రశంసిస్తూ శోభిత ధూళిపాలలి – బి"ఆర్.ఎస్. బ్రదర్స్ వారి ఈ సరికొత్త షోరూమ్ కేవలం వస్త్రాలకే పరిమితం కాదని, వేడుకలకు ప్రతిబింబం. పండుగలు మొదలుకుని వివాహాది శుభకార్యాల కలెక్షన్స్ వరకు కుటుంబంలోని అన్ని తరాల వారి అవసరాలకు అచ్చంగా సరిపోయే అనేక వైవిధ్యభరితమైన విశేషాలు ఈ షోరూమ్‌లో అడుగడుగునా అలరిస్తాయని అన్నారు.ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, ఛ్కెర్మన్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ- బి'సంప్రదాయాలను, ఫ్యాషన్లను ప్రతిబింబించే విధంగా మా 15వ షోరూమ్‌ను వనస్థలిపురంలో నెలకొల్పడం మాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ ప్రాంతం లోని ప్రతి కుటుంబానికీ ఇది షాపింగ్ గమ్యం అవుతుందని మా గట్టి నమ్మకమని



చెప్పారు. ఈ కార్యక్రమంలోఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, మేనేజింగ్ డ్కెరెక్టర్ ఎస్. రాజమౌళి,ఆర్.ఎస్. బ్రదర్స్సంస్థాపకుడు, హెూల్ ట్కెం డ్కెరెక్టర్ టి. ప్రసాదరావు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి 25 కోట్లు కేటాయించాలని మంత్రి సీతక్కని కోరిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ సెప్టెంబర్ 26:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రు. 25కోట్లు కేటాయించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమం శాఖ మంత్రి సీతక్కని వారి కార్యాలయంలో శుక్రవారం కలిసి కోరినట్టు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం 25 కోట్ల రూపాయలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఫండ్స్ మంజూరు చేయవలసిందిగా మంత్రి సీతక్కని కోరామని తెలిపారు. అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం అతి త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.



## చిన్న చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురికాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 26:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డలోని సర్వే నెంబర్ 60, 61 ప్రభుత్వ సీలింగ్ భూములు, అదేవిధంగా సర్వే నెంబర్ 118, 519లోని చిన్న చెరువు శిఖం భూములను కొంతమంది ఆక్రమించి అక్రమ నిర్మాణాలను చేపట్టారని వెంటనే చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు సమర్పించిన వినతిపత్రంలో దేవులపల్లి కార్తిక్ రాజు కోరారు. భూమిని స్వాధీనం చేసుకుని ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలని, అక్రమ నిర్మాణాలు ఆపాలని కోరారు. ఆక్రమణలకు పాల్పడ్డ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ మహిళలకు ఆదర్శం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్




మిర్యాలగూడ, సెప్టెంబర్ 26:–తెలంగాణ వీరనారీ చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా శుక్రవారంశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ ఎంతో మంది మహిళలకు ఆదర్శమన్నారు. వారి నుంచి స్ఫూర్తి పొంది మహిళలందరూ వీర మహిళలుగా తయారవ్వాలన్నారు. వారి స్ఫూర్తి, ఆశయ సాధనలో మేమంతా కలిసి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, %శీ%రజక సంఘం నాయకులు బాసాని గిరి, వై.దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన నిరుపేద కొంతం గంగారం పశువుల కాపరిగా పనిచేస్తు జీవించేవారు. అతని స్వంత ఇల్లుకూడ లేదు దాంతో సంఘ భవనం దగ్గర చిన్న పాకలో జీవిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం తీవ్ర బ్రెయిన్ స్ట్రోక్ రాగా అతనికి కాళ్లు చచ్చుపాడి పోయి చేతులు పనిచేయడానికి సహకరించక పోవడంతో వైద్యానికి మరియు రోజు వారి భోజనం సరుకుల కోసం దాతలకు విజ్ఞప్తి చెయ్యగా, అతని పరిస్థితి తెలుసుకున్న రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ నిత్యావసర సరుకులు బియ్యం, కూరగాయలు, పప్పు నూనె తదితర నెలసరి సామాగ్రి అందజెయ్యగా, ఎద్దండి ముత్యంపు రాజా రెడ్డి ,మాజీ సర్పంచ్ వాసరి రవి లు కొంత నగదు అందజేశారు. మరింత మంది దాతలు ముందుకచ్చి ఈ అభాగ్యునికి సహాయం చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళ్లెం శ్రీనివాస్, బొమ్మకంటి అనిల్ కుమార్, చింతకుంట సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శుక్రవారం రోజున రజక యువజన సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయికల్ మండలం తాసిల్దార్ నాగార్జున, జగిత్యాల జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, అల్లీపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ శేఖర్, విద్యుత్ శాఖ అల్లీపూర్ లైన్ ఇన్స్పెక్టర్ జి అర్జున్ అతిథులు విచ్చేసి వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి ఐలమ్మ గొప్పతనాన్ని స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎం ఏ ముఖిద్, మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, గ్రామ నాయకులు చిలుముల గంగారం, సుతారీ తిరుపతిరెడ్డి, రత్నాకర్ రావు, రాజగోపాల్, అనుమల్ల రాజ్ కుమార్, రజక సంఘ సభ్యులు రజక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం, కూలిన ఇండ్లు

మిర్యాలగూడ సెప్టెంబర్ 25:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం పరిసర ప్రాంతాల్లో గత నెల రోజులుగా చిన్న, భారీ వర్షాలు, గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో తడిసిన సుమారు 5 ఇళ్ల పాత, మట్టి గోడలు కులాయి. మిర్యాలగూడ పట్టణం సంతోష్ నగర్ లోని కురుమెట్ల వెంకటేశ్వర్లు పది గదుల గోడ ఒక వైపు మొత్తం కూలీ పోయింది. సీతరాంపురంలో ఎండి. ఆరిఫ్ ఇంటి గోడ, కుంచకూరి కృష్ణవేణి ఎసీసీ షీట్ల ఇంటి గోడ, గది గోడ పాక్షికంగా కూలింది. టాక రోడ్డులోని సిక్కు వాడలో టంక్ సంగీత్ సింగ్ ఇంటి గోడ కూలింది. ఎండి. జోహరా బీ ఎసీసీ గది పాక్షికంగా కూలింది. జలమయమైన వాడలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు కాసుల సత్యం పరిశీలించారు. కూలిన ఇళ్లను తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్, మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, టిపిఎస్ అంజయ్య, ఎఎస్ఓ రవీందర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ టి. రామకృష్ణ పరిశీలించారు. ఆర్ఐ రామకృష్ణ బాధితుల వివరాలు, నష్టం గురించి విచారించి ఉన్నతాధికారులకు నివేదించారు. సుమారు 70మిల్లి మీటర్ల రాత్రి కురిసిన భారీ వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయమాయ్యాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు

### చాకలి (చిట్యాల) ఐలమ్మ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 26

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి లో తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. తనంతరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన కులానికి చెందిన మహిళ అయినప్పటికీ భూమి కొరకు,భుక్తి కొరకు చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చాలా గొప్పదని అన్నారు. రోజుల్లో పేదల పక్షాన నిలబడి చాకలి ఐలమ్మ చేసిన సాయుధ పోరాటం మరువలేనిదన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పనిచేసినప్పుడే సమాజంలో పేదరికం ఉందని అన్నారు. కులం మతం గొప్పది కాదని ,గొప్ప కులంలో పుట్టినంత మాత్రాన గొప్ప వ్యక్తులు కాలేరన్నారు. వ్యక్తిత్వాన్ని బట్టి గొప్పవాళ్ళు అవుతారని తెలిపారు. అందర్నీ ఆదరించి పేదవారి అభ్యున్నతి కోసం పోరాడేవాళ్లే చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.చాకలి ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ప్రతి పౌరుడు ముందుకు పోవాలి.చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రెయింబవుళ్ళు కష్టపడి మునుగోడు నియోజకవర్గం ను రాష్ట్రం లోనే అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మార్కెట్ వైట్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ కౌన్సిలర్లు అంతటి విజయలక్ష్మి బాలరాజు,ఆలే నాగరాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మునుగోడు సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, చాకలి ఐలమ్మ కమిటీ అధ్యక్షుడు కేతరాజు రాజు, ఇంద్రపాల ముత్యాలమ్మ గుడి అధ్యక్షుడు రావుల స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

### పేదల ఆత్మగౌరవానికి చిహ్నామైన ఇందిరమ్మ గృహాలు

### రాజకీయ ప్రమేయం కమీషన్లకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు



దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల కొర్ర తండాలో "ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,నూతన గృహాన్ని ప్రారంభించి, ఇంటి యజమాని గీతా – సురేష్ కు శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు చూస్తుంటే ఆనందంతో నా కళ్లు చెమ్మగిల్లుతున్నాయి.పేదల ఆత్మగౌరవానికి చిహ్నామైన సొంతింటి కల నెరవేర్చే అవకాశం రావడం నా అదృష్టం అని ఎన్నికల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల గురించి నాటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబితే ప్రతిపక్షాలు హేళన చేశారు అని అన్నారు.ప్రభుత్వానికి నిధులు లేవని, కేవలం ఇండ్ల కోసం కాగితం ముక్కలిచ్చి ప్రజలను మోసం చేస్తారని ఎద్దేవా చేశారు. అవన్నీ వట్టిమాటలేనని అవాకులు చెవాకులు పేల్చారు. ఆ హామీలను నిజం చేస్తూ నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేయడమేగాక ఇప్పుడు గృహప్రవేశాలు చేసుకోవడం ఆనందదాయకం.రాజకీయ ప్రమేయం లేకుండా, కమీషన్లకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం అని అన్నారు.ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున ముందుకు సాగుతోంది అని పేదలకు ఇండ్లు కడితే కమీషన్లు రావన్న ఆలోచనతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ను కట్టి భారీ అవినీతికి పాల్పడింది. ఏకంగా గృహ నిర్మాణ శాఖనే లేకుండా చేసింది. రాష్ట్రం ఏర్పడే నాటికే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో పేదలకు ఏడాదికి లక్ష ఇండ్లు కట్టించినా పదేళ్లలో పది లక్షల ఇండ్లు దక్కేవి. కేవలం ధనాశతోనే ఈ పథకాన్ని పక్కన పెట్టారు అని వారు అన్నారు.ప్రజలు ఇచ్చిన అధికారం కుటుంబ ప్రయోజనాలు, స్వార్థం కోసం కాదు. రాష్ట్ర ప్రగతి, పేదల సంక్షేమం కోసం పాటు పడితే కావడం నా పూర్వజన్మ సుకృతం.మైనంపల్లి గ్రామానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీదుర్గ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రాసద వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో శ్రీదుర్గ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన కనకదుర్గ దేవి ఐదవ రోజు మహాలక్ష్మి అవతారంలో దర్శమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రతీ రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ తమ భక్తిని చాటి కుంటున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడు

## గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 9వ అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం రోజున సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా 6 నెలల నిండిన చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ పద్మావతి ఆకుకూరలు, చిరుధాన్యాలు, పప్పులు, పాలు, పెరుగు, పండ్లు, బెల్లంతో చేసిన పదార్థాలపై అవగాహన కల్పించారు. వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడు గర్భిణీలు, బాలింతలు, పిల్లలు వ్యాధి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లులకు, కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు.. అనంతరం తల్లులు కిషోర్ బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు డి. ఉమాదేవి, ఎం. పద్మ, జి. సింధూరి, ఆర్. సుమలత, ఆయమ్మ స్వరూప, పిల్లల తల్లులు, పిల్లలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు

దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ పంజాబ్ రాష్ట్రంలోని చండీఘార్ లో ఈనెల 21నుండి25 వరకు జరిగిన సిపిఐ 25వ,జాతీయ మహాసభలలో నూతనంగా జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి ని శుక్రవారం హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి,పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు వల్లమల్ల ఆంజనేయులు,సిపిఐ పడమటిపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,మాజీ సర్పంచ్ లు కిన్నెర యాదయ్య, కడారి రాములు, మాజీ ఉప సర్పంచ్ కాటం గోవర్ధన్ తదితరులున్నారు.




## వరి పొలాలను సందర్శించిన పొలాస శాస్త్రవేత్తల బృందం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26జగిత్యాల జిల్లా పొలాస దత్తత గ్రామమైన రాయికల్ మండలం అల్లీపూర్, కిష్టంపేట గ్రామంలో వరి పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం. ఈ క్షేత్ర సందర్శనలో వరిలో తెల్ల కంకి రావడానికి గమనించిన శాస్త్రవేత్తలు, రైతులు బిర్రు పొట్ట దశలో ఉన్న వరిపైరులో క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మీ. లీ. లేదా టెట్రా నీలిప్రోల్ 0.5 మీ. లీ.లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రా. ల చొప్పున లీటర్ నీటికీ కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు. దోమ ఉదృతికి కారణమగు సైపర్ మెత్రిన్, లామ్డా సైహలోత్రిన్, థైయోమిథాక్సమ్ ం లామ్డా సైహలోత్రిన్ మందులను పిచికారి చేయరాదని సూచించారు. అదేవిధంగా పి జె టి ఏ యు చేపట్టిన బృహత్కర కార్యక్రమమైన "ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం –రైతన్నకు నేస్తం" లో భాగంగా అల్లిపూర్ కిష్టంపేట గ్రామాల్లో వరి రకమైన జేజిఎల్ 24423 క్షేత్రాన్ని సందర్శించారు. వరి పంటలో వచ్చే బెరుకులను తీసివేయాలని విత్తనోత్పత్తి కావలసిన సలహాలను సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ఎన్ సంధ్యకిషోర్, డా.బి శ్రీనివాస్, డా. కే రాజేష్, డా. వై స్వాతి, బి శ్రీలక్ష్మి, ఏఈఓ సతీష్ రైతులు పాల్గొన్నారు.

## రిక్వెస్ట్ బస్ స్టాప్ బోర్డ్స్ ఏర్పాటు చేసిన నవ చైతన్య యూత్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని నవ చైతన్య యూత్ భూపతిపూర్ వారు ప్రజల సౌకర్యార్థం బస్ దిగడానికి, ఎక్కడానికి రిక్వెస్ట్ బస్సు స్టాప్ బోర్డ్స్ కొత్తపేట, వీరాపూర్, వడ్డేలింగాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేశారు. మంచి ఆలోచన చేసిన నవ చైతన్య యూత్ వారిని స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



## టీం శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్

## అమ్మవారిని దర్శించుకున్న బిజెపి శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 26 ... టీమ్ శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ శాంతినగర్. ఆర్గనైజర్ యశ్వంత్ కుమార్, సాత్విక్, తునుకోజు శ్రీనివాస్ చారి ఇంటివద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంను తునుకోజు శ్రీనివాస్ చారి బీజేపీ నాయకులు నాయకులు బీజేపీ తార్నాక డివిజన్ అధ్యక్షులు బండారి ఉపేందర్ యాదవ్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు మల్లికంటి వీరన్న, బిక్షపతి యాదవ్ తదితరులు దర్శించి అమ్మ వారి దీవెనలు పొందారు.